In Jammu and Kashmir, still an experiment is sought to be made by making Shaik Abdullah who once said that 'I am not a citizen of India', in power. That is the risk that is being taken. At any rate, Jammu and Kashmir wants a special status. Even Tamilnadu wants a separate status. Yesterday we had the Ravana Leela. You have given scope and you have given way to a set up that is likely to invoke, incite and make people, day by day, in terms of losing the structure of the country. After all, with all the bad that we can attribute to the British, they have given us a gift of united India with a single administration and a single Parliamentary set up. They have developed it a large extent. 1935 Constitution had extended into this 1950 Constitution. So, Sir, this single united India which was only present in the entire history of India, the single union concept-it is in damage, it is in danger, What is this? What is this hybridisa-tion of the Constitution, the concepts of our democracy and the monarchy? Sikkim is a Constitutional Monarchy. We cannot say that it is not a democtratic State in view of the 1974 Act but still it is a Constitutional Monarchy and we are a Republic. How can these two go together? After all, that was the reality that was already existing. Even the Indian External Affairs Minister had stated that 'these responsibilities are that we are solely responsible for the external

relations, for defence because defence of Sikkim and India are very much interconnected and there is mutual interest in them. Even as it is that was the position even without this amendment. When that is so, by virtue of this amendment what are we doing? They have said in clause (2) about the responsibilities of the Government of India. The Government of India shall be solely responsible for the defence and territorial integrity of Sikkim and for the conduct of regulations of external relations of Sikkim whether political, economic or financial and shall have the right of... etc. etc. What is left over? Nothing. Absolutely everything relating to the administration in Sikkim is our responsibility. The Indian Government is responsible to the Parliament of India. Let us face the realities. A constitution was held there and a further situation demands. Let China may say whatever it likes, whether you call it an expansionist country or not, but the people of the State had expressed their unanimous wish that they shall have all our benifits. Why not we be straight and let it be a Union Territory or it may be one of the Constituent States of India. That will be a correct perspective and that will be a correct set up. But on the other hand, while trying to go to the held of another set of people, if we are likely to expose ourselves to danger, it is not a good thing. It is definitly, absolutely and certainly not a good thing.

Then, Sir, it is not even Sikkim State, It is simply an association, though, no doubt, in the name of association, everything has been done. This is a farce. It is not a presentation of things in its reality, in its real aspect and from and thereby we are encouraging fissiparous tendencies, dissipating forces, in our own country. That is much more dangerous, After all, Sikkim State is a small State. But still by the present existing relationship we can safeguard our own position. Even if it is a developed State that serves our purpose. But by trying to bring into our fold, we cannot endanger our own position. That is my submission.

Sir, there is an electoral roll. The electoral roll is that of the Sikkim roll. We have the elections to the Parliament of India but the rest of it is not our jurisdiction. This is somthing,--I do not call it funny in the language of my friend--which is not necessary and something which could have been avoided. I will put it in that way.

Then Sir, the Sikkim Member of the Parliament of India is not responsible to the people of India. Every Member of the Parliament of India shall be representative of the people of India. But that gentleman comes here, sits here and has all the privileges with no responsibilities. The Sikkim citizens have no responsibilities.

This is very very unfortunate. Why our leaders have aotted in this manner, it surpasses my comprehension. After all, China is always accusing us using filthy langauge against our country in the discharge of its responsibilities. We cannot allow more accusations of a hostile country. The reality is that it should be made part and parcel if India. After all, Sikkim, Nepal-all these State were parts of India. Somehow they acquired separate status during the Britishraj and we are respecting it. But where the people of that oountry had asked for and wanted to be associated with us, why shall we have hesitation and inhibitions? It is here in that aspect that I am not able approve or appreciate the Constitutional set up that is sought to be brought here. Therefore, Sir, While the Sikkim Member of Parliament comes to the Parliament, what oath is he taking to be loyal to the constitution of India. That is very strange. He is a man who is not responsible to the Parliament of India, to the people of India, who does not owe allegiance to the constitution of India, who, no doubt, is not elected by the people of the country. But representative in the Lok Sabha is elected by the Sikkim Assembly and that Sikkim Assembly may be modified at any time. So, Sir, I rise that this Constitutional provision is more modulated to completely bring the Sikkim State as one of the constitutional States of India as a complete part of the Indian state and the citizens as a part of the Indian people. The leaders have not fully done what they should have done. The provisions are inadequate. Therefore, I am unable to agree with this amendment. 12-20 p.m.

శ్రీ ఎమ్. ఓంకార్ :—అధ్యక్షా, ఇప్పుడు 38వ సవరణ. సిక్కిం దేశాన్ని గురించి తీర్చి దిద్దే ఈ బిల్లు మన హౌస్ ముందుకు వచ్చింది. దానిని పరిశీలించే ముందు కొన్ని వాస్తవాలను గమనించవలసిన అవసరం యున్నది. అది చాల చిన్న దేశం షుమారు రెండున్నర లక్షల జనాభా, బహు జాతులు కలిగిన దేశం. 70 పర్సంట్ నేపాలీలు, 20 పర్సంట్ నేప్యాస్, 10 పర్సంట్ యితరులు ఉన్నారు. సిక్కిం ఒక ప్రత్యేకమైన అస్థిత్వం కలిగిన దేశం. బ్రిటిష్ హయాములో కొన్ని చారిత్రిక కారణాల మూలంగా మన భారతదేశానికి ఆ దేశం విదేశీ దండయాత్రల నుంచి రక్షింపబడే అధికారం మాత్రం కలిగి ఉన్నాము. మిగతా విషయాలలో ఆ దేశం మీద ఏవిధమైన సంబంధాలు లేవు. 1950లో దానికి కాన్‌స్టిట్యూషనల్ రూపం యివ్వడం జరిగింది. అందులో కూడ స్పష్టంగా పొందుపరచినది ఏమంటే- దేశ రక్షణ, విదేశీ వ్యవహారాలు మనకు, మిగతా అంతరంగిక వ్యవహారాలు వాళ్లవి. కాని యిప్పుడు రాజ్యాంగ సవరణ ద్వారా మనం చేసిన పని ఏమిటి? వాళ్ల ప్రజలు 32 మంది శాసనసభ్యులను ఎన్నుకుంటారు. కాని ఆ శాసనసభకు ఏవిధమైన అధికారాలు లేవు. మన భారత కేంద్రప్రభుత్వం నామినేట్ చేసిన చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ ఉంటాడు. ఆయనే శాసనసభకు అధ్యక్షత వహిస్తారు. స్పీకర్ కాదు అధ్యక్షత వహించేది. ఇతనికి ఎన్నో అధికారాలు ఉన్నాయి. ఇదివరకు యిక్కడ రాజ్‌ప్రముఖ్ ఎట్లా ఉన్నాడో అట్లాగే యిప్పుడు అక్కడ చోగ్యాల్

రాజుగా ఉన్నాడు. రాచరికం తీయలేదు. రాజకీయాధికారం తొలగించలేదు. అసెంబ్లీ ఉన్నది. కాని ఆర్థిక విషయాలలో పోలీసు విషయాలలో, మైనారిటీ సమస్యల మీద తలెత్తే ఏ సమస్య అయినా. ఒక మాటలో చెప్పాలంటే ముఖ్యమైన ప్రతి అంశం మీద పూర్తి నిర్ణయం చేసే అధికారం. అవసరం అయితే వీటో చేసే అధికారం ఈ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కు ఉన్నదనే విషయం గమనించాలి. అంతే కాదు. ఒకవేళ చోగ్యాల్ కు, చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ కు తేడా వచ్చినట్లయితే. ఘర్షణ వచ్చినట్లయితే దీనిమీద పూర్తి నిర్ణయించే అధికారం కేంద్రప్రభుత్వానికి ఢిల్లీలోనే ఉంటుంది. ఒక్క మాటలో చెప్పాలంటే - గవర్నరు రిపోర్టు క్రింద ఎట్లా ఆంధ్రప్రదేశ్ 1973 లో పడి ఉన్నదో. అట్లాగే పేరుకు అసెంబ్లీ. ఎన్నికలు అన్ని పెట్టించి చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ తో సర్వం నడిపించే స్థితి సిక్కిం శాసనసభలో చేశారు. అయితే ఒకటి మనం యిక్కడ గమనించాల్సి ఉన్నది. సిక్కిం కాంగ్రెస్ ఈ రాజ్యాంగ చట్టాన్ని ఆమోదించక ముందు చాలా తీవ్రంగా ఈ ప్రతిపాదనలు అన్నిటిని వ్యతిరేకించింది. చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ అక్కరలేదు అన్నారు. అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవద్దు అన్నారు. కాని ఎట్లాగైతే నేమి భారత ప్రభుత్వం వాళ్ల పై ఒత్తిడి తీసుకువచ్చి [illegible]ంగ తీసుకొన్నది. ఇది ఒక యాస్పెక్ట్. రెండవది. అక్కడ ఉన్న సిక్కిం ప్రజల యొక్క వాస్తవమైన అభిప్రాయం ఏమిటి? వాస్తవమైన ప్రయోజనాలు ఏమిటి? ఆ రాష్ట్రి అభివృద్ధికి తీసుకోవలసిన యితర చర్యలు ఏమిటి? వీటిని గురించి ఇండియా గవర్నమెంట్ ఏ వైఖరి కలిగి యున్నది అనేది కూడ గమనించాలి. ఆ విధంగా చూసినప్పుడు చోగ్యాల్ రాజరికం పోవాలి. నిజమైన సంపూర్ణమైన పరిపాలనాధికారం కావాలి అని ఆ ప్రజలు సాగించే పోరాటాన్ని చోగ్యాల్ అవసరం అయితే అమెరికా సామ్రాజ్య వాదుల సహాయంతో అణచడానికి పూనుకొన్నటువంటి రోజులలో ఆ ప్రజలు బాగా తిరగబడుతూ ఉంటే ఇండియా గవర్నమెంట్ చోగ్యాలకు మద్దతుగా నిలిచి సైన్యాన్ని పంపి పోరాటాన్ని అణచినది. కాని చోగ్యాల్ రాజరికాన్ని కూలదోయడానికి ఏ విధంగాను చర్యలు తీసుకోలేదు. ఇది మనం దృష్టిలో ఉంచుకోవాలి. 1958 లో వచ్చిన తిరుగుబాటును 1973 లో వచ్చిన తిరుగుబాటు చాల అతి స్పష్టమైన ఉదాహరణగా మనముందు నిలిచి ఉన్నాయనే సంగతి గమనించాలి. ఈ రోజు పరిస్థితి ఏమిటి? చోగ్యాల్ రాజుగా ఉన్నాడు. అతని ఆస్తిపద్దులు అలాగే ఉన్నాయి. దీనిని పరిశీలించినట్లయితే భారత దేశంలో గుత్త పెట్టుబడిదారీ వర్గాలు, జమీందారీ వర్గాలు అధికారం చలాయిస్తున్నప్పుడు అక్కడ కూడ ఈ రాజరికాన్ని రద్దు చేస్తే తమ వర్గ ప్రయోజనాలు దెబ్బతింటాయి కాబట్టి వర్గ స్వభావ రీత్యా అక్కడ దోపిడి వర్గాలు అన్నిటిని నిలబెట్టే బాధ్యత ఇండియా గవర్నమెంట్ తీసుకొన్నది అనే విషయం మనకు స్పష్టం అవుతున్నది. సిక్కింలో ఉండే కాంగ్రెస్ నాయకులను బుట్టలో వేసుకోగలము అనే పాలసీ యిప్పుడు ఈ దేశమును సంపూర్ణంగా కేంద్రపాలిత ప్రాంతాలలో ఒకటిగా చేసుకొని, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉన్న సాధారణ హక్కులను కూడ తీసివేసి వాళ్లను అవిధంగా చేస్తున్న తరువాత ఇండియా యొక్క ఔన్నత్యం ఏమి ఉంటుంది? ఇది వక్క మ్రింగిన రేలకాయ

సంగతి అవుతుంది. ఇవ్వాళ చాల వాటంగానే అగుపడుతుంది. కాని రేపు దీనితో ఉత్పన్నం అయ్యే సమస్యలు అంతర్జాతీయంగా, జాతీయంగా చాల తీవ్రమైనవి అని మనవి చేస్తున్నాను. ఈ నాడు ప్రపంచంలో ఎవరు ఈ చర్యను హర్షించ గలుగుతారు ? చైనా గాని, రష్యాగాని ఎవరైనప్పటికి యివ్వాళ గాని రేపు గాని కళ్లు తెరుస్తారు. అంత దూరం ఎందుకు ? మన వెంగళరావుగారికి కనువిప్పు కలుగుతుంది. ఇంకా నాలుగు రోజులు గడిచిన తరువాత ఎందుకు ఈ తద్దినం తీసుకువచ్చి పెట్టుకున్నామని మన భారత ప్రభుత్వం తీసుకొన్న చర్య అక్కడ ఉన్న జాతిని ఆర్థిక రాజకీయ సాంఘిక జాతీయ ప్రయోజనాలకు పూర్తిగా భిన్నమైనది. స్వతంత్ర భారత దేశంగా, సోషలిజాన్ని లక్ష్యంగా పెట్టుకొన్న ఈ దేశంగా అది నాకు నమ్మకం లేదు గాని చెపుతున్నది కాబట్టి ఆ మాట అనవలసి వస్తున్నది. తీసుకొనే చర్య కాదు. ఒక రకంగా భారత పెట్టుబడిదారీ వర్గం తన దోపిడి కోసం, తమకు మార్కెట్ ఏర్పాటు చేసుకొనే ఉద్దేశ్యంతో చేసిన చర్యగా మాత్రమే దీనిని భావించవలసి వస్తున్నది. అంతకన్న మరేమి లేదు. మేము ఈ బిల్లును సంపూర్ణంగా వ్యతిరేకిస్తున్నాము. మేము కోరేది-చోగ్యాల్ రాజరికం పోవాలి. ఆ దేశ ప్రజలకు పరిపాలనా బాధ్యత మొత్తానికి మొత్తం సంపూర్ణమైన అధికారాలు యివ్వాలి. వాళ్ళ అంతరంగిక వ్యవహారాలలో జోక్యం వద్దు. 1950 లో చేసుకొన్నటువంటి ఒప్పందం ప్రకారం దేశ రక్షణ విదేశాంగ వ్యవహారాల పరిమితి అయితే సరిపోతుంది. వారి వెనుకబడిన తనాన్ని దూరం చేయడానికి మన చేతనైన కాడికి ఆర్థిక పారిశ్రామిక తదితర ఏ సహాయం అయినా సరే చేయడం మంచిది. తోటి దేశంగా దానికి సహాయంచేసే సమాన హోదాతో దానిని గమనించి ఆ రకంగా చేయడం భవిష్యత్‌లో చాల ఉపయోగంగా ఉంటుంది. వివిధజాతులు కలిసి ఉండడానికి, ఒక జాతి పీడ నుంచి విముక్తం కావాలంటే అందుకోసం విడిపోయే హక్కులతో సహా స్వయం నిర్ణయాధికారం కావాలనే పరిస్థితి విషమించక ముందే జాగ్రత్త పడాలంటే ప్రభుత్వం తీసుకొనే చర్యలు సంపూర్ణంగా మానుకుంటే సాధ్యం అవుతుంది. లేకపోతే లేదు. ఈ బిల్లులో ఉన్నటువంటి ఈ ప్రమాదకర అంశాలు దృష్టిలో పెట్టుకొని దీనిని సంపూర్ణంగా వ్యతిరేకిస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, ప్రైమినిస్టర్ ఆఫ్ ఇండియా డిక్టేటర్ అని చెప్పారు ; అందులో ఏమి సందేహం లేదని చెబుతున్నాను.

నేను ఈ రిజల్యూషన్ వ్యతిరేకించడంలేదు. అయితే, ఈ గవర్నమెంటులో వున్న లోట్లు ఏమిటో చెప్పాలని నా ఉద్దేశం. మనకు స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలయింది. "గరిబీ హఠావో" అంటూ "గరీబోంకో హఠావో" చేసేస్తున్నది. ఈ నాడు పల్లెటూళ్లలో చిన్నరైతులు, సన్నకారు రైతులు దినదినం బిచ్చగాళ్లు అయిపోతున్నారు. వారికి యింకేమీలేదు. ఈ కాంగ్రెసు గవర్నమెంటు కాపిటలిస్టు గవర్నమెంటు. టాటాలు, బిర్లాలు, దాల్మియాలు బ్రతుకుతున్నారు: పేదప్రజలపై బ్రతుకుతున్నారు. ఇప్పుడు సిక్కిం వారిని తీసుకుంటున్నారు. ఇప్పుడు మనవద్ద జాబ్స్ యివ్వాలి. మనవారికే జాబ్స్ లేవు;

హైస్కూల్స్‌లోను, కాలేజెస్‌లోను వారికి సీట్సు యివ్వాలి. ఇది ఏ విధంగా చేస్తారు? మీరు పార్లమెంటులో తీసుకొచ్చారు కాబట్టి యిక్కడ కూడ తీసుకు వస్తున్నారు. మీకు బ్రూట్ మెజారిటీవుంది కాబట్టి ఏది తీసుకువచ్చినా పాస్ చేసుకుంటారు. ఇది కాన్‌స్టిట్యూషన్‌కు 38వ అమెండుమెంటు. ఎన్ని అమెండు మెంట్సు తీసుకొచ్చారో చూడండి. ఈ గవర్నమెంటుకు సిగ్గువుందా అని అడుగుతున్నాను. వేరే దేశాలలో ఏ విధంగా జరుగుతున్నదో చూడండి. తమకు అనుకూలంగా చేసుకోవాలనుకున్నప్పుడల్లా అమెండుమెంట్సు తీసుకు వస్తున్నారు. బంగ్లాదేశ్ సందర్భంగా ఆవిడకు భారతరత్న వచ్చింది. అనేక వందల మంది సిపాయిలు చనిపోయారు. అనేకమంది ముండలయిపోయినారు. తండ్రులు లేని పిల్లలయినారు జీతాలు లేవు, చచ్చిపోతున్నారు, వారల జీవితాలన్నీ పాడైపోయినవి. బాంగ్లాదేశ్‌లో యుద్ధం జరిగింది. ఇక్కడ వందలమంది సిపాయిలు చనిపోయారు, ఇందిరాగాంధికిమాత్రం భారతరత్న దొరికింది. ఇప్పటికి మన దేశం ఎన్నో చిక్కు పరిస్థితులలో వుంది. ఇంకా కొత్తని మనం ఎందుకు పెట్టుకోవాలి. జమ్మూ కాశ్మీర్ యింకా ఎన్నాళ్లు నడవాలి? మనకు ఇప్పటికి అది పరిష్కరించడం గాని, సాధించుకోవడంగాని సాధ్యం కాలేదు. ప్లెబిసైట్‌కు వదిలి పెట్టారు, ఇక్కడ ప్రజల నిర్ణయానికి వదిలిపెట్టారు. ఈనాడు యీ విషయంపై ఎక్కువగా చెప్పకుండా, మన ఆశయానికనుగుణంగా, చుట్టుప్రక్కలవుండే వారు మనకు సహాయం కోరితే యివ్వాలి. ఇక్కడ వుండే ప్రజల బాధలను కూడ దృష్టిలో పెట్టుకొని యిటువంటి విషయాలలో నిర్ణయాలు తీసుకోవాలని మనవిజేస్తూ యింతటితో సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పి. జనార్దనరెడ్డి :—అధ్యక్షా, మహాశయా, ఇప్పుడు కాన్‌స్టిట్యూషన్‌కు యీ అమెండుమెంటు తీసుకురావడం సబబా? కాదా అన్నది విచారిస్తే— అసలు కాన్‌స్టిట్యూషన్‌ను ఎన్నిసార్లు అనవసరంగా అమెండ్ చేయడం జరిగింది? దీనికి బదులు కాన్‌స్టిట్యూయెంట్ అసెంబ్లీని కూర్చోబెట్టుకొని మన కాన్‌స్టిట్యూషన్‌లో ఎన్ని మార్పులు రావాలో, ప్రజలకు ఎంత చైతన్యం వచ్చిందో, ప్రజల భావాల ప్రకారం కాన్‌స్టిట్యూషను మార్చుకోవాలిగాని, పదే పదే కాన్‌స్టిట్యూషను మార్చడం వల్ల కాన్‌స్టిట్యూషనుకు వుండే విలువ మనం పోగొట్టుకుంటున్నామేమోననే విషయం ముందుగా ఆలోచించడం అవసరమని చెబుతున్నాను. మనది ఫెడరల్ స్టేట్. ఆ విధంగా మన కాన్‌స్టిట్యూషను మేకర్స్, ఫౌండింగ్ ఫాదర్స్ మన కాన్‌స్టిట్యూషన్‌ను ఆ విధంగా రూపకల్పన చేశారు. ఆ తత్వమే లేకుండా చేస్తున్నటువంటిది యీ అమెండుమెంటు అని మనవి చేస్తున్నాను. ఫెడరల్ స్ట్రక్చర్‌నే నీళ్లు కార్చే విధంగా యిది వున్నది; దీనివలన మన కాన్‌స్టిట్యూషను కారెక్టర్‌కే దెబ్బ వచ్చిందని నేను మనవి చేస్తున్నాను. అసలు పార్టిషను యొక్క చరిత్ర చూస్తే మనకు చాలా విషయాలు అర్థమవుతాయి. ఈ కాంగ్రెసు నాయకులు, ఇండియన్ యూనియన్ ఏర్పాటు చేసినారు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఎప్పుడు గద్దె ఎక్కుదామా అనే ఆతృతతో హిందుస్థాన్, పాకిస్తాన్ అని విడదీయడం జరిగింది. అది చాల విచారకరమైన విషయం. అసలు పార్టిషన్ కాకపోయేది. రేపో ఎల్లుండో ప్రైమ్‌మినిస్టర్ అయిపోవాలనే

కుతూహలం లేకపోతే పార్టిషన్ అయ్యేదికాదు. అబుల్ కలాం ఆజాద్ గారు వ్రాసిన చరిత్రచూస్తే ఆ విషయం తెలుస్తుంది. మన దేశంపై ప్రేమ? అదేమీలేదు. ఇదంతా అవకాశ వాదానికి దారితీసింది. టిబెత్ పోయినప్పుడు ఏమిచేశారు? వరల్డ్ అంతా నెహ్రూజీకి అపీల్ చేశారు. అప్పుడు పంచశీల అన్నాం. ఇంకేమేమో అన్నాం, కాన్ స్టిట్యూషను అమెండుమెంటు లేకపోయినా మనతో సిక్కింవుండేదే.

(Mr. Speaker in the Chair)

టిబెట్ పోగొట్టుకున్నాం. అది బఫర్ స్టేట్ గా పనిచేసేది. అప్పటి పరిస్థితులు చివరకి ఎక్కడికి దారితీశాయో, ఏమి జరిగిందో, నెహ్రూగారు కాలం చేసింది కూడా దీనివల్ల నేనని మనకు తెలుసు. ఇప్పుడు కాన్ స్టిట్యూషన్ కు యీ అమెండు మెంటు తీసుకొచ్చాము. ముఖ్యంగా నరసారెడ్డిగారు ఒక విషయానికి జవాబు చెప్పాలి-ఇప్పుడు సిక్కిం అసెంబ్లీ పాస్ చేసినది, మేము ఇండియన్ యూనియన్ లో చేరదాంఅని, చోగ్యాల్ ఇప్పుడు మనకు అనుకూలంగా వున్నారు కాబట్టి బిల్లు పాస్ అయింది. రేపు వారు మారితే ఏమి అవుతుంది, మళ్లీ మార్చుకుంటారా? దీనిని విచారించకుండా యీ అమెండుమెంటును తీసుకొచ్చారని నేను అను కుంటున్నాను. రేపు అక్కడ అసెంబ్లీ, చోగ్యాలు మనకు వ్యతిరేకంగా తిరుగుతారనుకోండి, అసెంబ్లీలో, మేము సభ్యులుగా ఉండము అని తీర్మానం పెడతారు. అప్పుడు మనం ఏమి చేస్తాము ?.. shall be responsible for the participation and representation of political institutions of India.. వారందరికీ పొలిటికల్ యిన్ స్టిట్యూషన్సులో–వెంగళరావుగారి హయాములో యీ అసెంబ్లీలోగానీ, కాంగ్రెసులోగానీ, పంచాయతిరాజ్ లోగానీ తెచ్చిపెట్టే హక్కు కలిగింది. ఈ విషయమై ఏమి ఆలోచిస్తున్నారో, సిక్కింవారికి పొలిటికల్ ఎంప్లాయిమెంటు ఎట్లా యిప్పిస్తారో యిప్పుడు నరసారెడ్డిగారు చెప్పాలని కోరుతున్నాను? 12-40 p. m.

శ్రీ కె. రంగదాసు :—అధ్యక్షా, ఈ ఎమెండుమెంటు ద్వారా మనకు అయ్యవారు ఏమి చేస్తున్నారు అంటే తప్పులు వ్రాసి దిద్దుకొంటున్నారు అని అర్థమవుతున్నది. తరచుగా యీ విధంగా ఎమెండుమెంటులు తేవడం వారికి అలవాటై పోయింది. ఇంతకుముందే మనం ఆర్డినెన్సుల గురించి మాట్లాడుకున్నాము. ఆర్డినెన్సులను ఎంతచౌకగా విడుదల చేస్తున్నారో దాదాపు అంతే చౌకగా పార్లమెంటులో కూడా యీ ఎమెండుమెంటులు తేవడం జరుగుతున్నది. దీనికి కారణం ఒక్కటే. పార్లమెంటులోకానీ, అసెంబ్లీలో గానీ ఒక పార్టీయే బలమైన పార్టీగా వుండడం. ఇతర పార్టీల దృక్పథాలను ఖాతరు చేయకుండా, ప్రజల అభిప్రాయాలను ఖాతరు చేయకుండా, విదేశీ ప్రభుత్వాల సలహాలకే విలువ యివ్వడంవల్ల యీ విధంగా జరుగుతున్నది. ఇతర రాజకీయ వాదులు, రాజకీయ నాయకులు వారికి వ్యతిరేకం అయినందువల్ల, వారిచ్చే మంచి సలహాలను కూడా త్రోసిరాజనడం అలవాటు చేసుకొని, తమకున్న మెజారిటీని దుర్వినియోగం చేసుకొంటున్నారు. ఇలాంటి ఎమెండుమెంట్సు ద్వారానే తెలంగాణా హక్కులను పాడుచేసి, తెలంగాణా వారిని శాశ్వతంగా బానిసలుగా వుంచడానికి పార్లమెంటులో....

Sri P. Narasa Reddy:—Is this relative to this ?

శ్రీ కె. రంగదాసు :—దానికి సంబంధించి [illegible] మాట్లాడుతున్నాను, నాకు మాట్లాడే హక్కు ఉన్నది.

శ్రీ జె. వెంగళరావు :—ఇక్కడ ఏది వచ్చినా [illegible] గారు అదే మాట్లాడతారు, ఎక్కడ బయలుదేరినా అక్కడికి [illegible], మాట్లాడనీయండి వారిని.

శ్రీ కె. రంగదాసు :— పార్లమెంటులో [illegible] తీర్మానం చేశారు ముల్కి రూల్సు ఆమోదిస్తూ. ఆంధ్రులు దానికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభించేటప్పటికి దానిని అమలుపెట్టకుండా మళ్లీ [illegible] ప్రజల కండ్లకు గంతలు కట్టి ఆరుసూత్రాల పథకం పార్లమెంటులో ఆమోదింపచేశారు. ఒకే సమయంలో—కొన్ని నెలలలోనే పార్లమెంటులో [illegible]గా తారుమారు చేశారు. పార్లమెంటులో ఎమెండుమెంట్సు తేవడం అంత సులువైపోయిందన్న మాటకోసం చెబుతున్నాను. ఇందిరాగాంధిగారు ఏ నిమిషంలో ఏది చెబితే అదే రకమని ఆమోదించబడుతుంది. కాని ఇప్పుడేమీ అవసరమొచ్చిందని [illegible] సిక్కింను చేర్చుకున్నారు? మన స్టేటులో ఒక చిన్న [illegible] జను [illegible] స్టేటు వుంటుందేమో అది. జనాభా 4 లక్షల లోపు మాత్రమే ఉండవచ్చు. దానిని మన పక్కన వున్న యితర దేశాలు కాజేస్తాయనే బాధతోనే దానిని మనకు ఎసోసి యేట్ స్టేటుగా పెట్టుకోదలచుకున్నారో లేక వారిమీద నిజంగా దయ, అవరణ [illegible], వారి ఆర్థిక పరిస్థితులను బాగు చేద్దామని పెట్టుకోదలచుకున్నారో అర్థంకావడం లేదు వారి దైనందిన జీవితాలను, వారి ఆర్థిక పరిస్థితులను బాగుచేయదలచుకుంటే — నీవే బిచ్చమెత్తుకొని తింటున్న పరిస్థితులలో, ఇంకొక దేశానికి ఏదో తిండి పెడతాను అంటే — నీవు యిచ్చేది కూడా అక్కడ నీ ఏజెంట్సు, ఏజెంట్సు స్నేహితులు కాజేస్తారు తప్ప నిజంగా ఆ ప్రజలకు ముట్టే పరిస్థితికూడా లేదు. కాశ్మీరు సమస్యను మనం చూస్తూనే ఉన్నాము. అది రావణాసురుని కాష్టము వలె కాలుతూనే ఉన్నది. ఈ రోజు పేపర్లో కూడ చూచాము. మీర్ కాసిం గారు త్వరలోనే బహుశః షేకబ్దుల్లాగారు ముఖ్యమంత్రికూడా కావచ్చునని చెప్పారు. తమాషా చూస్తాము, కానీయండి తరువాత వ్యవహారం ఎట్లా తిరుగుతుందో. నేను కాశ్మీరు ప్రధానమంత్రిగా వున్నప్పుడు ఏ పరిస్థితులలో వున్నదో మళ్లా అదే పరిస్థితులలో అక్కడకుపోయి కూర్చోవాలి తప్ప మిగతావేవీ అంగీకరించడానికి వీలులేదని షేకబ్దుల్లాగారంటున్నారు. ఒకవేళ యిప్పుడు కొన్ని కండిషన్సుకు అంగీకరించి ఆ రాష్ట్రానికి అధినేత అయినా మళ్లా కొరివితో తల గోక్కున్న పరిస్థితి తెచ్చిపెట్టతీగుతాడు. అదిమాత్రం మనం మరచిపో కూడదు మనం అర్థం చేసుకొని కూడా పొరపాటుచేయడం అలవాటైపోయింది. మెజారిటీ వున్నది. వారిచేత మెప్పు పొందాలి. కాశ్మీరు యిష్యూ పాకిస్తాను యిష్యూ, హిందుస్తాన్ యిష్యూగా కాకుండా ఇంటరెస్టెడ కంట్రీస్ యిష్యూగా ఉన్నప్పుడు దానిని సాల్వు చేస్తున్నట్లుగా మనంతట మనమే చలిగాంచేసిన పరిస్థితి తెచ్చినట్లుగానే యీ సిక్కిం పరిస్థితి కూడా తెచ్చిపెట్టుకున్నారని అనుమానపడ

వలసివుంటుంది. సిలోను నుంచి 600 కుటుంబాలను మనకు పంపించుతామంటే శ్రీకాకుళం జిల్లాలో గానీ, విశాఖపట్టణం జిల్లాలోగానీ వారికి నివాస స్థలాలు ఏర్పాటుచేసి, వారు బ్రతకడానికి అవకాశం కలిగేటట్లు చేయడానికి కేంద్ర ప్రభుత్వం 80-85 లక్షల రూపాయల సరకూ డబ్బు స్టేటు గవర్నమెంటుకు అప్పుగా యిస్తానని చెప్పి యిక్కడకు కొన్ని కుటుంబాలను పంపించిన తరువాత 20-22 లక్షల రూపాయలు మాత్రమే యిచ్చి మిగతాది ఎగగొట్టారు. ఇచ్చిన డబ్బు గ్రాంటుగా యివ్వడం లేదు. మనం తిరిగి చెల్లించ వలసిన పరిస్థితి వున్నది. అక్కడ వారు జీవించడానికి అవకాశాలూ కలిగించే పరిస్థితి లేదు. ట్రయిబల్సుగా వున్నవారు కూటికీ గుడ్డకూ బాధపడే పరిస్థితి వున్నది. ఈ ప్రభుత్వం గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ వారిని చూచే పరిస్థితిలేదు. అటువంటప్పుడు ఎవరి డబ్బు అని యిష్టం వచ్చినట్లు యితర దేశాల వారికోసం కోటాను కోట్ల రూపాయలు తగలబెట్టుతున్నారని నేను ప్రశ్నిస్తున్నాను. మెజారిటీ ఉన్నదికాదాయని, ప్రజల సొత్తును ఏ విధంగానైనా దుర్వినియోగపరచవచ్చునని, ప్రపంచంలో వారి పేరు ప్రతిష్టలు పెంచుకోడానికి చేస్తున్న ఎత్తుగడ తప్ప యిది యింకొకటి కాదు ఈ సిక్కిమును ఎస్సొసియేట్ స్టేటుగా గుర్తించినప్పుడు అక్కడ చోగ్యాలు దీనికి యిష్టపడలేదు. అక్కడ రాజుకూ, అసెంబ్లీకీ కూడా తగాదాలు వచ్చాయి. ఆ తగాదాలు పెట్టే వారిలో కూడ మన చేయి వున్నది. చోగ్యాలును ఎట్లాగో ఒప్పించి—నిర్బంధ విధానంగా దీనిని మనమే తెచ్చి పెట్టాము. ఆయన మాట్లాడతానని యిక్కడకు వస్తే మాట్లాడే అవకాశం కూడా మొదటిసారి మన ప్రధాన మంత్రి కల్పించలేదు. దిక్కూ మొక్కూ లేని పరిస్థితి ఏర్పడింది కదాయనే భావంతో ప్రాధేయ పూర్వకంగానో ఎట్లాగో ఆయన అమ్మగారి దర్శనం చేసుకొని, అమ్మా, నీవు చెప్పినట్లే వింటాను అన్న తరువాత రక్షించాను పో అని అమ్మగారు చెప్పినట్లుగా ఉంది యిది. పరిస్థితులు కలుగజేసి, వారిని లొంగదీసుకొని, తాత్కాలికంగా వారి పరిస్థితులు బాగు చేసుకోడానికి వారు చూస్తుంటే—వారిని బాగు చేయడానికి, చక్కదిద్దడానికి ఏదో చేస్తున్నాము అంటే యిది కేవలం స్వార్థంతో కూడుకున్న బూటక విధానం తప్ప మరొకటి కాదు. అక్కడ వున్న ముఖ్య మంత్రి బుర్ర తిరిగినప్పుడు వెంటనే ఒక తీర్మానం చేస్తారు—మీ దగ్గరకు వస్తే కూడు గుడ్డ దొరుకుతుందనుకున్నాము, కానీ అన్నం బదులు సున్నం దొరికింది, మీరు యిచ్చేదీ పోయింది, ప్రక్కనుంచి తెచ్చుకునేది పోయింది, కాబట్టి మీ అండ మాకు వద్దు అన్నప్పుడు మళ్లా మనం యింకొక ఎమెండుమెంటు పెట్టుకోవాలి. మేము యీ మధ్య గోవా వెళ్ళినప్పుడు అక్కడ వారు చెప్పారు—మేము ఖర్మం చాలక మీ దేశంలో చేరడానికి ఒప్పుకున్నాము, పోర్చుగీసు టెరిటరీలో వున్నప్పుడు మాకు అన్నం, డబ్బు దొరికేది అని.

శ్రీ జె. వెంగళరావు:—నైజాము, బ్రిటిషువారి పరిపాలన—ఉండాలనే వారు కూడ కొంతమంది యిప్పటికీ వున్నారు.

శ్రీ కె. రంగదాసు :— దేశంలో పరిస్థితులు చూస్తుంటే అట్లాగే అనుకోవలసి వుంటుంది. అప్పుడు ఒక రాజు వుండేవారు, ఇప్పుడు చాలామంది రాజులు అయ్యారు. కమ్యూనిస్టులు సమర్థిస్తే సమర్థించవచ్చు కానీ......

శ్రీ వంకా సత్యనారాయణ :—కమ్యూనిస్టు పార్టీ దేశ స్వాతంత్ర్యం కోసం చాలా పాటుపడింది.

శ్రీ కె. రంగదాసు :—వారికంటే నేనూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నాను, నేను జైలుకుకూడా వెళ్లాను. వారే ఏదో చేశామని గర్వపడకూడదు. మిగతావారు కూడా కొంత చేసారని మీరు కూడా భావించాలి. సమితనాడు వారేమి అంటున్నారు? మా రక్షణ మాత్రం మీ చేతులలో పెట్టుకోండి, మేము కూడా ఎసోసియేట్ స్టేటుగా ఉంటామని వారంటే మనం ఎందుకు నిరాకరించాలి? ఆ రాష్ట్రం మన అధికారంలో వుంది కనుక యివ్వడానికి వీలులేదు అంటాము. రాష్ట్రాలు ఈ రకంగా అడగడానికి మనమే అవకాశం కల్పిస్తున్నాం. లేదా, చైనా చేసినట్లు బహదూర్‌గా చేయండి — టిబెటును తీసుకున్నారు. అట్లాగే నేపాలు, భూటానువంటి వాటిని తీసుకోండి. మీ కత్తికి అడ్డం ఏమి వుంది? వాటిని కూడా కాజేస్తే మన సరిహద్దులు రక్షించబడతాయి. మేము ఏమి మొర పెట్టుకున్నా వెంగళరావు గారే విననప్పుడు, అక్కడ ఇందిరమ్మ గారు ఏమి వింటారు? రాజ్యాంగానికి ఇటువంటి సవరణలు తెచ్చేటప్పుడు ప్రజల అభిప్రాయం ముందుగా తీసుకుని తరువాత తేవాలి కాని పార్లమెంటులో పాసు చేసుకున్న తరువాత రాష్ట్రాలకు పంపి ఇది మోస్ట్ అర్జంట్ అని ముఖ్యమంత్రులకు హుకుం జారీచేసిన తరువాత పాస్ చేయక ఏమి చేస్తాం, తప్పదు కదా. భవిష్యత్తులోనైనా మొదటి ప్రజాభిప్రాయం తీసుకుని తరువాత యిటువంటి సవరణలు తేవాలని చీటికి మాటికి సవరణలు తెస్తే రాజ్యాంగానికి విలువ ఉండదని తమ ద్వారా ముఖ్యమంత్రి గారికి ప్రధానమంత్రి గారికి తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

Sri N. Venkataratnam (Guntur-II) :—I seek one clarification from the Hon. Minister. The chair knows that we are governed under a federal system of Constitution of the Government. As per this constitutional amendment, the very nature and character of the entire Constitution gets changed. Now we are heading to a confederation. Does it permit to have a federal as well as a confederate system in the same Constitution? That is one point on which I seek a clarification.

Next, I submit that it is not for us to decide whether it is good or not. It is for the other State to decide whether it is good to join the Indian Union. Of course, from the point of view of defence, it is our outlook to have an eye on this bordering State. Sikkim being a bordering State, it is for us to have adequate measures and

to have it in our fold. This kind of friendship may not be good, because we are shouldering a heavy responsibility as far as this State is concerned. We find from this amendment that Sikkim is having a right to be protected but it is not having an obligation to be governed by us. If Sikkim really wants to be Governed by us, we must have no objection, because it is our bordering State and it does not appear to be so. It wants to have every benefit from the Indian Government, but not to be ruled or governed by the Indian Government. So, I seek a clarification on this aspect from the hon. Minister.

Sri P. Narasa Reddy:—So far as this point is concerned, I would quote the speech of the External Affairs Minister from his reply on the debate in the Lok Sabha. He said that it does not change the Federal structure at all. Therefore, we have given special status to that particular country. It is stated as follows: 'It has been mentioned that the original Indian concept of a federal structure with a bias towards unitary system is sought to be changed. I do not see any change in that respect. All those States which are in the federal structure with the so-called bias towards the unitary system are still bound by the same system. To this family there is another who is coming through in a some what lesser form. To oversimptify it, if the total distance is 100 yards he has chosen to travel upto 40 yards; and what you say is that, unless he comes the full 100 yards, you would not push him away 100 yards.

శ్రీ జె. దామోదరరావు (బుగ్గారం) :—అధ్యక్షా, రాజ్యాంగానికి తెచ్చిన సవరణ బిల్లును యిప్పుడు మనం చర్చిస్తున్నదానిని నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. 1972 లో రెండు లక్షల జనాభా కలిగిన సిక్కిం రాష్ట్రంలో అనేక యిబ్బందులు కలిగిన సందర్భంలో చోగ్యాల్ కోరితే అక్కడి ప్రజా ప్రతినిధులలో సమైక్య భావం కుదిరినప్పుడు భారత దేశాన్ని సంప్రదించి మధ్యవర్తిత్వాన్ని కోరినప్పుడు మన ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు మధ్యవర్తిగా ఉండి పరిపాలన సమగ్రంగా సాగే పరిస్థితి చేయాలని కోరారు. ఆ సందర్భంలో భారత దేశానికి ఎసోసియేట్ స్టేటుగా వుండడానికి వారు ఒప్పుకున్నారు. ఈ సందర్భంలో భారత దేశం ఇన్‌వాల్వ్ కావలసి వచ్చింది కాని ఏవో దురుద్దేశాలున్నాయని అనుకోవడం కాని ఆ విధంగా భావించడం కాని సరైనది కాదని మనవిచేస్తున్నాను. దీనితో మంచి పేరే వస్తుంది కాని వారు పూర్తిగా దరిద్రులు, వారిని సంపూర్ణంగా రక్షించే బాధ్యత, పోషించే బాధ్యత మనపై ఉన్నదనడం సమంజసం కాదు. వారు కూడా స్వతంత్ర ప్రతిపత్తితో జీవనం గడుపుకునే దేశం. మారుతున్న ప్రపంచంలో చిన్న ముక్కగా వుండడం మంచిది కాదనే భావంతో మంచి భావాలు, ఆశయాలు కలిగిన భారత దేశంతో మైత్రి చేయాలనే ఉద్దేశంతోను వారివల్ల

మనకు మనవల్ల వారికి రక్షణ ఉంటుందనే భావంతోను పొందే గాని యిందులో భారత దేశం కుతంత్రం లేదని మరొకసారి మనవి చేస్తున్నాను. ఈ రాజ్యాంగ సవరణను బలపరుస్తున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ :—అధ్యక్షా, ఈ రాజ్యాంగ సవరణను నేను బలపరుస్తున్నాను. ఐతే సవరణను స్ఫూర్తి చేస్తూ చాలా అసందర్భమైన విషయాలు సభ్యులు తీసుకురావడం జరిగింది.

Sri C. V. K. Rao:—I raise a point of order, Sir.

Sri Vanka Satyanarayana:—I am not going to yield to him.

శ్రీ సి.వి.కె. రావు:—అసందర్భం అంటే అర్థం ఏమిటి? అదే అసందర్భం అన్నమాట. Here, the Members have fully participated in the discussion. It is upto the Chair to say whether there is anything Parliamentary or non-parliamentary. What right has that Member got.....(interruptions)

శ్రీ వి. శ్రీకృష్ణ :—తెలుగు భాషలో అసందర్భం అంటే సందర్భం కానిది అని అర్థం. అందులో అన్‌పార్లమెంటరీ ఏమీ లేదు.

శ్రీ వంకా సత్యనారాయణ :—రావుగారికి ఇంగ్లీషులో తెలుగు కంటె ఎక్కువ విట్ ఉంటుంది. అధ్యక్షా, ఈ బిల్లుకి యింటర్నేషనల్ రిపర్కషన్ ఉంటుంది. మనం దారుణంగా దాడి చేశామని చైనా చెప్పేది లేదని అలాగే దాని సార్వభౌమిక అధికారాన్ని దిగ్భ్రమింపగామని యిండియాలో డిక్టేటర్‌షిప్ ఉందని ఈ సందర్భంలో చెప్పడం జరిగింది. దేశానికి ఒక ప్రమాదం వచ్చింది. అది పెద్ద ప్రజాస్వామిక వాదులమని నిరూపిస్తామని యిప్పుడున్న డెమోక్రటిక్ ఇనిస్టిట్యూషన్సు రద్దు ఐపోయి దాని స్థానంలో పార్టీ రహిత ప్రజాస్వామికం కావాలని ఒక ఉద్యమం కూడా భారతదేశంలో వస్తున్న మాట నిజం. అధ్యక్షా తమకు గుర్తు చేస్తున్నాను. ఇదే సమస్య హిట్లరు అక్కడ పార్లమెంటు అధికారంలో ఉండగా యిదే సమస్య ఆనాడు లేవదీయడం జరిగింది. హిట్లరు వచ్చిన తరువాత ఉన్న పార్లమెంటును నాశనం చేయడం డిక్టేటర్‌షిప్ రావడం జరిగింది. కొంత మంది సోదర సభ్యులకు డిక్టేటర్‌షిప్ అర్థం కావడం లేదు అనుకుంటాను. వారు డిక్టేటర్‌షిప్ అనే మాటను వాడుతున్నారు. డిక్టేటర్‌షిప్ భారతదేశంలో ఉంటే వారు అక్కడ మాట్లాడడానికి అవకాశం ఉండదు. బహుశా జైలులో కూడా ఉండరు. మెసాకర్ కూడా చేస్తారు. అదే డిక్టేటర్‌షిప్‌లో జరిగింది. హిట్లరుగాని, ముసోలినీగాని టోజోగాని చేసిన పని అదే. చిలీలో అదే జరిగింది. ఇండియాలో ప్రజాస్వామికంలో లోట్లుంటే మార్చుకోవలసిన బాధ్యత ప్రజలది. ఇది డిక్టేటర్‌షిప్ యిది పోవాలని కోరడం మాత్రం ఈ సందర్భంలో న్యాయం కాదని మనవిచేస్తున్నాను. ఏవరకు ధోరణి పోయిందంటే హైదరాబాదు నవాబు రాజ్యమే మేలు అంటూ స్వతంత్ర పోరాటాన్ని కళ్ళను చేసే స్థితి భారతదేశంలో

వచ్చింది. ఇది విచారకరం. అసెంబ్లీ సభ్యులు కూడా దానిని బలపరుస్తున్నారు. అలాగే టిబెట్టు చైనా విషయం వచ్చినప్పుడు మనం ఆక్రమించి ఉండాల్సినది. చైనా కంటె ముందు మనం ఆక్రమించాలి అనే పాయింటు రెయిజ్ చేశారు. టిబెట్టు ఆనాడు మనం ఆమోదించాము చైనాలో అంతర్భాగమని. ఈనాడు అదే చైనా భారతదేశంయొక్క రాజ్యాంగంలో సిక్కింయొక్క విదేశాంగ విధానం డిఫెన్సు కూడా......

Sri P. Janardana Reddy:—Nobody recognised that.

శ్రీ వంకా సత్యనారాయణ:— ఎందుకోసం యిప్పుడు అలా మాట్లాడుతున్నారు? సిక్కిమ్‌లో కొన్ని డెమాక్రటిక్ రిఫారమ్స్ రావాలని ఆందోళన వచ్చింది. అక్కడ అసెంబ్లీ పాసు చేసినది. ప్రజలు పోరాడారు. అయితే వారి చైతన్యానికి అనుగుణంగా మార్పు చేయవలసిన బాధ్యత మనమీద పడినందువలన మార్పు చేస్తున్నాము. ఆ దేశ ప్రజల ఔన్నత్యం కోసం మన దేశం సహాయం చేయడంలో తప్పు ఏమీలేదు. అయితే మోనార్కి పోతే మంచిదే. ప్రజా ఉద్యమం తీవ్ర స్థాయికి చేరినప్పుడు మోనార్కి ఉండదు. అన్ని దేశాలలో పోయారు. దానికి దోహదకరంగా ఉండాలి. అయితే ప్రజలలో చైతన్యం తప్పుడు దారులు పట్టి ఇతర దేశాల కుట్రలకు స్థానం చేసే అవకాశం ఉన్నప్పుడు ఏ దేశభక్తుడైనా భారత దేశ స్వతంత్రాన్ని కాపాడాలని కోరేవాడు ఎవడైనా హర్షించడు. సామ్రాజ్యవాదులకు స్థానం లేకుండా చూడాలనే ప్రతి దేశం హర్షించాల్సిన ఘటన, దీనిని డిక్టేటర్షిప్ చేయవలసిన పని అని వారికి ఉన్న స్వాతంత్రాన్ని హరిస్తున్నామని చెప్పడంలో ఔచిత్యం ఏమీ కనిపించడంలేదు. అధ్యక్షా, గన్‌బోట్ డిప్లమసీ లేదని సోదర సభ్యుడు అన్న మాటలు. డిగాగార్షియాలో అమెరికావాడు చెప్పుచేతలలో మనం లేమని ఇండిపెండెంటు ఫారిన్ పాలసీ ఫాలో ఔతున్నామని కొంతమేరకు భారతదేశంలో యిండిపెండెంటు ఎకానమీ బిల్డప్ చేసుకుంటున్నామని ద్వేషంతో సామ్రాజ్య వాదులు డిగాగార్షియాలో తీసుకువచ్చి సైన్యాలను, యాటమిక్ బాంబ్, హైడ్రోజన్ బాంబులను పెడుతుంటే అది గన్‌బోట్ పాలసీ కాదా? ప్రభుత్వం ఖండించలేదా, ప్రజలు ఖండించలేదా. ఏ సందర్భంలో ఏది తోచితే అది మాట్లాడుతున్నారు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉంది. రాజ్యాంగాన్ని మార్చుకునే అధికారం ప్రజలకు ఉంది. అది వారి సొంత విషయం. దానికోసం ప్రజలను ఉత్తేజపరచాలి. దేశాన్ని ఏకం చేసుకోవాలి. దానికి తోడుగా డి. ఎం. కె. నినాదం దేశ సమైక్యతను విచ్ఛిన్నం చేసే ఆలోచనా విధానం ఈనాడు ప్రధానంగా దేశానికి పట్టిన అరిష్టాలలో ఒకటి. దానిని ప్రజానీకం ఆమోదించరు, సిక్కిం ప్రజాస్వామికంలో మార్పులు రావాలి. ఆర్థికంగా డెవలప్ చేయడానికి సహకారం యివ్వాలి. సిక్కిమ్‌ను బేస్ చేసుకుని అంతర్జాతీయంగా సామ్రాజ్యవాదులు కుట్ర చేస్తున్నారు. దానిని బంగ్లాదేశ్ విముక్తితో లింకు పెడుతున్నారు. ఎన్నికలలో గెలిచిన తరువాత అధికారములోకి రావాలని చూసిన వారికి సహాయం చేశాముకాని అయూబ్ ఖాన్‌కి యాహ్యాఖాన్‌కి గాని సహాయం చేయలేదు. మన సోదరులు అయూబ్

ఖాన్ యాహ్యాఖాన్ వస్తే యావత్తు దేశం బాగుపడుతుందని అంటున్నారు. దేశం బాగుపడదు సరికదా డెమోక్రసీ నాశనం అయే ప్రిన్సిపుల్స్ అడాప్టు చేస్తున్నారు. దీనిని గర్హించాలి. సిక్కిం అమెండుమెంటును ఆమోదిస్తూ అదే సందర్భంలో సిక్కిం డెమోక్రటిక్ రిఫారమ్స్ కోసం ప్రజలయొక్క [illegible] పురోభివృద్ధి కోసము చేయగలిగినదంతా చేసి [illegible] పాటుపడ [illegible] పొతాము అని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

*శ్రీ పి నరసారెడ్డి :—అధ్యక్షా, గౌరవసభ్యులు 35 వ అమెండు మెంటు గురించి అభిప్రాయాలు తెలిపినారు. ఇదివరకు నేను మనవి చేసినట్లు శ్రీనివాసులు రెడ్డిగారు 35 వ అమెండుమెంటు ఎందుకు తేవలసివచ్చిందో కారణాలు ఏమిటో సమర్థించవలసినదిగా ఆమోదిస్తూ వారు మాట్లాడినారు. మళ్ళా ఆ విధముగా ఆ పాయింటు మీద చెప్పనక్కరలేదు. మిగతా సభ్యులు అంతా కూడా ఇంటర్‌నేషనల్ ఎఫైర్సు మీద మాట్లాడినారు. [illegible] పాలసీ అఫెయిర్సు మీద కొంచెం మాట్లాడినారు. ప్రధాన మినిస్టరు డిక్టేటర్‌షిప్ - గురించి కొందరు మాట్లాడారు. అసెంబ్లీ కూడా 35 వ అమెండుమెంటు గురించి కాదు కనుక జవాబు చెప్పనక్కరలేదు. కొందరు పెట్టుబడిదారీ విధానం భారత దేశంలో ఉంది. అక్కడ కూడా పెట్టుబడిదారీ విధానాన్ని నడపడానికి యిది వచ్చిందిఅన్నారు. [illegible] భారతదేశంపైన ఆక్రమణ చేసినప్పుడు కొందరు అగ్రెషన్ కాదని అన్నారు. మన భూభాగం యింకొకరు ఆక్రమించినప్పుడు ఏమీ అనలేదు. సిక్కింలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి. అక్కడ ఉండే అనేకమైన ప్రజానీకం ప్రధాన మినిస్టరు కలిసినట్లుగా మేము అసోసియేటెడ్ మెంబర్‌షిప్ భారతదేశంతో వారికి కావాలని తీర్మానించి కోరారు. వారితో మనకు ఉండే 25 సంవత్సరముల సంబంధంవల్ల అసోసి యేటెడ్ మెంబరుగా ఉండడానికి అంగీకరించి మనం కాన్‌స్టిట్యూషనల్ అమెండు మెంటు చేసుకుంటూ ఉంటే అక్కడ ఉండే పెట్టుబడిదారులకు రక్షణ కల్పిస్తున్నా మంటే ఎంత సమంజసంగా ఉంటుంది? అందువల్ల యిప్పుడు అక్కడ పెట్టుబడిదారీ విధానం అనే సమస్య లేదు. మనం యిక్కడ మన డెమోక్రాటిక్ సిస్టంలో ఎలా అయితే డెవలప్‌మెంటల్ కార్యక్రమాలు ఎకనామిక్ యాస్పెక్ట్ గురించి చేసుకుంటున్నామో వారు వారి కార్యక్రమాలు మనతో యిముడింప చేసుకో వాలని బహుళ మెజారిటీతో 32 మంది మెంబర్సులో 31 మంది మెంబర్సు కలిసి తీర్మానించిన రిజల్యూషన్ ఆమోదించి అంగీకరించినాము. ఇంక పునరాలోచన అవసరంలేదు. గౌరవసభ్యులు జనార్దనరెడ్డిగారు సూటిగా జవాబు చెప్పాలని శలవిచ్చినారు. మళ్ళా వారంతా ఒకే తీర్మానం చేస్తారు, వెళ్ళిపోతామంటే విడిచిపెడతారా అని అడిగారు. ఎవరైనా సూయిసైడు కమిట్ చేస్తే ఎవరు వద్దంటారు? మరి జవాబు చెప్పమంటే ఏమి చెప్పగలను? 25 సంవత్సరాలనుంచి వారికి భారతదేశంతో ఉండే సంబంధంవల్ల వారంతా యిక్కడ ఉండే పార్ల మెంటులో సభ్యత్వం కోరి ఆర్థిక విధానంలో వారుకూడా భాగస్వాములుగా ఉండి మనతో సహాయం కోరడం మనకు కూడా రక్షణ పాలసీలో స్ట్రేటిజికగా సిక్కింను రక్షించి ప్రజానీకమునకు కావలసిన సహాయం చేయడం మన లక్ష్యంగా యిదివరకు

యిండిపెండెన్సు అయిన తరువాత పెట్టుకున్నాం. కాబట్టి దానికి ఒక రూపానికి తీసుకుని పెట్టిన తరువాత అమెరికన్ యింపీరియలిజం, పాకిస్తాన్ ఏమన్నారు. చైనా ఏమన్నది అనేదానికి జవాబు చెప్పడం అనవసరం అని మనవిచేస్తూ ఈ రిజల్యూషను ఆమోదించాలని కోరుతూ శలవుతీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు :—చాల అసందిగ్ధముగా వున్నా సిక్కిం అసోసియేటెడ్ స్టేట్ అనే దానితో వచ్చి ఇండియాలో చేరినది. సిక్కింకి సంపూర్ణ సార్వభౌమాధికారాలు వున్నవి అంటున్నా దాని పొజిషన్ ఏమిటో క్లియర్‌గా లేదు. సిక్కింలో సోషలిస్టు విప్లవంవచ్చి అక్కడున్న సహజ సంపద అంతా సిక్కిం ప్రభుత్వ పరమైతే దానిని భారత ప్రభుత్వం వ్యతిరేకిస్తుందా ? లేక అనుకూలముగా వుంటుందా ? అక్కడ సోషలిస్టు విప్లవము వచ్చి మనిషికి మనిషికి భేదము లేకుండా సోషలిజమ్‌ని అమలులో పెడితే దానిని వ్యతిరేకిస్తారా ? మన భారత దేశములో సోషలిస్టు విధానము లేదు. అక్కడ వస్తే దానిని వ్యతిరేకిస్తారా లేక అది అయినా సోషలిస్టు దేశమయినదని ఊరుకొంటారా ? 1-10 p.m.

*శ్రీ పి. నరసారెడ్డి :—వచ్చే పార్లమెంటు ఎన్నికలలో శ్రీ రావు గారు పార్లమెంటుకు ఎన్నికయి అక్కడ ఈ ప్రశ్న వేస్తే బాగుంటుంది. భారత ప్రభుత్వ ఫారిన్ పాలసీ ఏమి వుంటుందో ఇప్పుడు నేను ఏమీ చెప్పలేను.

Mr. Speaker ;—The question is that the following resolution be passed:

"That this House ratifies the amendments to the Constitution of India falling within the purview of the proviso to clause (2) of Article 368 thereof, proposed to be made by the Constitution (Thirty-sixth Amendment) Bill, 1974 as passed by the two Houses of Parliament, which seeks to give effect to the wishes of the people of Sikkim for strengthening Indo-Sikkim Co-operation and inter-relationship and the short title of which has been changed into "The Constitution (Thirty-fifth Amendment) Act, 1974."

The Resolution was passed.

Sri C. V. K. Rao :—Sir, we request a division.

Mr. Speaker ;—It is a little late. The Resolution has already been declared 'passed'.

STATUTORY RESOULTION AND GOVERNMENT BILL:
THE A.P. LAND REVENUE (Additional Wet Assessment) Bill, 1975

(Discussion contd)

Sri A. Sreeramulu: Sir, I beg to move that:
"This House disapproves the Andhra Pradesh Land Revenue (additional Wet Assessment) Ordinance, 1974, (Andhra Pradesh Ordinance No.10 of 1974) promulgated by the Governor on the 10th of December, 1974."

Mr. Speaker:—Motion moved.

Sri J. Vengal Rao:—Sir, the Bill may also be moved.

Sri A. Sreeramulu:—Sir, I bring to your kind notice that in practice the mover need not move the Resolution first; he can speak and then move the resolution.

Mr. Speaker:—Yon have moved the Resolution and bill may also be moved.

Sri C. V. K. Rao:—Sir, the Resolution is in connection with the Bill which exists in the same form as the Ordinance. Under the Rules the Statutory Resolution, under rule 79 is moved. It reads:

(1) A resolution, notice of which has been given in pursuance of a provision in the Constitution or in an Act, shall not be ballotted under Rule 29 (5).

If the Speaker admits notice of such a resolution it shall be immediately issued in a notice paper under the heading "Statutory Resolutions" and a copy there of sent to the Government.

(3) The Speaker may after considering the state of business in the House, and in consultation with the Leader of the House, allot a day or days, or a part of a day for the discussion of any such resolution.

Now, it is an important resolution, but you have allotted only a part of the day tomorrow. The whole day may be put apart for this resolution. Let the discussion be taken up tomorrow and the entire day may be allotted. Let the Bill be taken up at a later stage.

Mr. Speaker:—Let the Bill also be......

Sri C. V. K. Rao :— Sir, supposing my resolution is passed tomorrow, then the Bill cannot be taken up. Therefore, the resolution must be gone through first in *toto* and after it is disposed of either way, the Bill can be taken up.

Therefore, we request that one day may be allotted for this.

Sri A. Sreeramulu :— Sir, let me make a small submission. Supposing this statutory resolution is by any chance accepted and passed, then there is no question of considering the Bill at all. That is the effect and impact of the Bill. But according to the practice the Bill and the Resolution can be simultaneously discussed. But this Resolution has to be put to vote and then the Bill be taken up.

Mr. Speaker :— In view of what Sri A. Sreeramulu has said I have to give a ruling.

Sri C. V. K. Rao :— Is Mr.Sreeramulu representing the Speaker Do not put us in such a delicate and embarassing position, Sir.

Mr. Speaker :— I will give my ruling.

శ్రీ వి. శ్రీకృష్ణ:— అధ్యక్షా, ఈ రిజల్యూషన్‌కి సెలక్ట్ కమిటీనుంచి వచ్చిన బిల్లుకు సంబంధము లేదు. ఇది ఆర్డినెన్సు మీద తీసుకువచ్చిన రిజల్యూషన్. ఆర్డినెన్స్ సరియైనది కాదని, దానిని విత్‌డ్రా చేసుకోవాలని, దానికి వ్యతిరేకముగా మూవ్‌చేసిన రిజల్యూషన్ ఇది. అందువల్ల ఈ రిజల్యూషన్‌ని ముందు చర్చించి తరువాత బిల్లు తీసుకొంటే బాగుంటుంది.

శ్రీ యన్. వెంకటరత్నం :— ఆర్డినెన్సు వేరు. బిల్లు వేరు అని చెప్పారు. ఆర్డినెన్సు చర్చకు రావడము లేదు. బిల్లు వస్తున్నది. ఆర్డినెన్సు రిజల్యూషన్ రెండూ కలిపి విచారించినట్లయితే అభ్యంతరము లేదు. ఇది పూర్తిగా వేరు. ముందు రిజల్యూషన్‌పైన చర్చ అయిన తరువాత బిల్లును తీసుకొనవచ్చును.

Mr. Speaker :— Under the statute once an ordinance is issued by the Government during the recess of the Assembly, certain things are open to the Government and to the Members. The Members while passing the ordinance have got a staturory right, after the ordinance has been placed before the House, to ask that shall not be approved, i.e. they may ask for the disapproval of the ordinence seeking that the resolution should be passed. At the same time it is open to the Government after having issued the ordinance to withdraw the ordinance. The Governor can also withdraw it. But if it is not their desire to withdraw, but to enact, they will come with a Bill.

There have been precedents in the parliament and elsewhere that when a statutory resolution is moved by a Member of the House seeking for the disapproval of the ordinance and the Government also moves a Bill in pursuance of the ordinance and seeks that both these things may be taken up and discussions continued together. subsequently the resolution must first be taken up for voting and thereupon depending on the result of voting the question of taking up the Bill would arise.

శ్రీ సి. వి. కె. రావు :— ప్రెసిడెంటు వుండాలి కదా. నేను రిజల్యూషను 1.20 p.m.
పై మాట్లాడిన తరువాత అది వస్తుందా రాదా ? రెండూ సైమల్టేనియస్‌గా ఈ హౌస్ ఎలా చర్చిస్తారు ? బిల్లు పాస్ చేస్తారు, తీర్మానం పాస్ చేస్తారు, రెండింటిమీదా డిస్కస్ చేయాలంటే దేనిమీదా మాట్లాడాలి ? ఒక మెంబర్ బిల్లు మీద మాట్లాడితే ఇంకో మెంబరు రిజల్యూషన్ మీద మాట్లాడాలా ? ఇక్కడ డెఫినిషను ఏమున్నదంటే "......means a motion or resolution which is made in pursuance of any statute or enactment for the time being in force." ఆర్డినెన్సు ఫోర్సులో వున్నది కనుక దానిమీద మాట్లాడుతున్నాము.

Mr. Speaker :—Whatever it is, I have given my ruling because you asked me for it. This matter came up before the Parliament also and the Speaker gave a ruling and it is binding upon me also. These things could be taken up together.

శ్రీ సి వి కె. రావు :— ఒక క్లారిఫికేషను. రిజొల్యూషను మూవ్ చేశారు దానిపై చర్చ వుంటుంది కదా. మరి బిల్లు కూడా...........

మిస్టర్ స్పీకర్ :— రెండూ ఒకటే Just you can speak anything while discussing the motion on the Governor's address, here also you can talk on both the things.

శ్రీ సి. వి. కె. రావు :— రిజొల్యూషను మూవ్ చేశారు కదా. దానిపై మాట్లాడతాము.

మిస్టర్ స్పీకర్ :— మీరు రెండింటిపై మాట్లాడవచ్చు.

* Sri P. Narasa Reddy :- I also invite your attention to the precedent in this House. Your predecessor gave a ruling previously on the Panchayat Samithis and Zilla Parishads (Amendment) Ordinance

Mr. Speaker :—There are precedents in the Parliament itself.

శ్రీ సి. వి. కె. రావు : — నేను రిజొల్యూషను మూవ్ చేయాలి కదా.

Mr. Speaker :—That will come tomorrow.

Sri P. Narasa Reddy : —Sir, I beg to move :

"That the Land Revenue (Additional Wet Assessment) Bill, 1975, as reported by the Select Committee be taken into consideration."

Mr. Speaker :—Motion moved. Mr. Sriramulu will now speak.

Sri A. Sriramulu : - It is already 1 25 p m. It will be very good if I am permitted to speak tomorrow. There is only 5 minutes left. I need 30 minutes to explain why I moved the resolution.

శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. బిల్లు కాపీపై ఇంకా శంకరరెడ్డిగారి సంతకం వుంది. రామచంద్ర నాయుడుగారి పేరు వుండాలి కదా.

శ్రీ జె వెంగళరావు :— శంకరరెడ్డిగారు వున్నప్పుడు నేను టేబుల్ మీద పెట్టాను. అప్పుడు శంకరరెడ్డిగారు వున్నారు.

శ్రీ సి. వి. కె. రావు :— మనకు ప్రిసిడెంటు వుంది. చచ్చిపోయిన వారి పేరు మీద కూడ పెట్టటం జరిగింది.

Sri A. Sriramulu :—That is a relevant point of order. I have another point of order. Whenever an ordinance is issued and when that is placed in the House, the Government will have to place the statement explaining the reasons as to why the Government issued

the ordinance. Such a statemet is not given to us. At least with this Bill the Minister should have supplied that statement.

* Sri P. Narasa Reddy:—The Governor issues the ordinance on the basis of his satisfaction and there the objects and reasons are not shown, As far as the Government is concerned, in the Bill itself we have shown the objects and reasons.

Sri A. Sriramulu:—Please refer to "Parliamentary by Kaul and Shekdar. It is clearly stated that the Government will have to place the statement giving reason for issuing the ordinance.

Mr. Speaker:—The Minister will please look into this. The House is now adjourned till 8-30 a. m. tomorrow.

(The House then adjourned to meet again at 8-30 a. m. on Wednesday, the 5th February 1975.)

APPENDIX

REPORT OF THE DECISIONS OF THE BUSINESS ADVISORY COMMITTEE TAKEN AT ITS MEETING HELD ON 3RD FEBRUARY, 1975.

The following decisions were taken by the Business Advisory Committee at its meeting held on 3rd February, 1975 in regard to the Business to be transacted in the Assembly.

4-2-1975 (*Tuesday*)

1. Ratification of the Constitution (Thirty-sixth Amendment) Bill, 1974.
2. Resolution disapproving the Andhra Pradesh Land Revenue (Additional Wet Assesment) Ordinance, 1974.
3. The Andhra Pradesh Land Revenue (Additional Wet Assessment) Bill, 1975. (As reported by the Select Committee).

5-2-1975 (*Wednesday*)

1. Resolution dissapproving the Andhra Pradesh Land Revenue (Additional Wet Assessment) Ordinance, 1974.
2. The Andhra Pradesh Land Revenue (Additional Wet Assessment) Bill, 1975. (As reported by the Select Committee).
3. Resolution dissapproving the Andhra Pradesh Commercial Crops (Special Assessment) Ordinance, 1974.
4. The Andhra Pradesh Commercial Crops (Special Assessment) Bill, 1975. (As reported by the Select Committee).

6-2-1975 (*Thursday*)

1. Resolution disapproving the Andhra Pradesh Commercial Crops (Special Assessment) Ordinance, 1974.
2. The Andhra Pradesh CommercialCrops (Special Assessment) Bill, 1975. (As reported by the Select Committee).
3. The Andhra Pradesh Municipalities (Amendment Bill,) 1975
4. The Andhra Pradesh Municipalities (Second Amendment) Bill, 1975.

7-2-1975 (*Friday*)

Private Members Business.

8-2-1975 (*Saturday*)

Holiday (Second Saturday)

9-2-1975 (*Sunday*)

Holiday.